

ప్రజాశక్తి
గురువారం 14 సెప్టెంబర్ 2023

456 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలు

- కలెక్టర్ డాక్టర్ సృజన - ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో 456 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన వివరించారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిఎం క్యాంపు కార్యాలయం నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష'పై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సృజన, జెసి నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ సృజన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈనెల 15 నుంచి గ్రామ, వార్డు వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య రక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఆరోగ్యశ్రీ కరపత్రాన్ని పంపిణీ చేసి ప్రభుత్వం అందజేసే సేవలను వివరించాలన్నారు. 16 నుంచి ఎఎన్ఎంలు, సిహెచ్‌ఒలు ఆరోగ్య సర్వే చేసి యాప్‌లో డేటాను నమోదు చేయాలని ఆదేశించారు. ఇంటింటి క్యాంపెయిన్‌లో ప్రతి పౌరుడీ హెల్త్ కేస్ రికార్డు నమోదు చేయాలన్నారు. ఈ నెల 30 నుంచి జిల్లాలో మొత్తం 456 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 428, పట్టణ ప్రాంతంలో 28 జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంపుల్లో అవసరమైన మందులు ముందుగానే సిద్ధం చేసుకుని, మెడికల్ కిట్లు కూడా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. స్పెషలిస్ట్ డాక్టర్లు, పిహెచ్‌సి వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది 'జెఎఎస్' మెడికల్ క్యాంపుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా అనే అంశంపై ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ రూపొందించిన బ్రోచర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామ గిడ్డయ్య, డిఆర్‌ఒ కె.మధుసూదన్ రావు, ఐసిడిఎస్ ఇన్‌ఛార్జీ పీడీ వెంకటలక్ష్మమ్మ, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పాల్గొన్నారు.

KURNOOL DISTRICT

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

డిఆర్ఒ బాధ్యతల స్వీకరణ

- కలెక్టర్‌ను కలిసిన డిఆర్ఒ మధుసూదన్ రావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నూతన జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఒ)గా కె.మధుసూదన్ రావు బుధవారం ఆయన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు కలెక్టర్ డాక్టర్ జి.సృజనను, జెసి నారపురెడ్డి మౌర్యను వారి ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పాలనలో ప్రత్యేకత చూపాలని డిఆర్ఒ కె.మధుసూదన్ రావుకు కలెక్టర్ సృజన సూచించారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిఆర్ఒ

16న కర్నూలులో ఆటో ర్యాలీ

- ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్

ప్రజాశక్తి-ఆలూరు

ఈనెల 16, 17న కర్నూలులో చేపట్టే ట్రాన్స్‌పోర్ట్ రాష్ట్ర సదస్సు సందర్భంగా 16న ఉదయం బళ్లారి చౌరస్తా నుంచి ఎస్‌టిబిసి కళాశాల వరకు జరిగే ఆటో ర్యాలీలో డ్రైవర్ల అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి (సిఐటియు) కె.ప్రభాకర్ కోరారు. బుధవారం ఆలూరులోని ఆటో కార్మికులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్, ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు డి.తిమ్మప్ప మాట్లాడారు. జిఒ 21 వల్ల ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ-చలానా పేరుతో ప్రభుత్వం డ్రైవర్ల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తోందని మండిపడ్డారు. ఈ మధ్యకాలంలో పెట్టీ కేసులతో ఆటో డ్రైవర్లను వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లపై భారాలు వేయడమే పనిగా పెట్టుకుందని, డ్రైవర్ల సంక్షేమం గురించి ఆలోచించడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రవాణా రంగ వ్యతిరేక విధానాలను 16, 17న జరగబోయే సదస్సులో చర్చించి భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఆటో యూనియన్ నాయకులు ఎల్లప్ప, బాషా, ముని, సుంకప్ప, వీరన్న, సూరి, శీను, సద్దాం, రైతు సంఘం నాయకులు సుంకన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

ప్రభుత్వ ఆదాయానికి గండి

- ప్రధానోపాధ్యాయుని చేతివాటం
- కారు చౌకగా పాత ఇనుప బెంచీల విక్రయం
- అధికారుల పర్యవేక్షణ కరువు

ప్రజాశక్తి - హోళగుంద

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. పాఠశాలకు సంబంధించిన పాత ఇనుప బెంచీలు, సామాన్లను కిలో రూ.32 చొప్పున అమ్మేశారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.50 పలుకుతుండగా ఆయన సొంత నిర్ణయంతో రూ.32లకే విక్రయించి చేతివాటం ప్రదర్శించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త బెంచీలు రూ.800కు కొనుగోలు విక్రయించినట్లు తెలిసింది. ఎవరికీ తెలియకుండా పెండేకల్ విష్ణు, ఎమ్మిగనూరు శివ అనే ప్రయివేట్ వ్యక్తులకు 15 రోజుల క్రితం తక్కువ ధరకు విక్రయించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అవినీతికి పాల్పడినట్లు సమాచారం. విద్యార్థులకు నాబార్డ్ నిధుల ద్వారా విశాలమైన గదుల నిర్మాణం పూర్తయింది. మరో 20 గదులు నాడు-నేడు కింద రూ.2,32,98,548తో నిర్మాణ దశలో ఉన్నాయి. విద్యార్థులకు గదుల కొరత ఉందనే నెపంతో పాఠశాల పాత సామగ్రిని ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నిబంధనలు తుంగలో తొక్కి

నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా ఇనుప బెంచీలు అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలలో పాత వస్తువులు, చెట్లు, ఇతర ఏ సామగ్రి అమ్మకాలు జరగాలన్నా పత్రిక ప్రకటన ఇవ్వాలి. దండోరా వేయించాలి. తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు తెలియజేయాలి. తర్వాత బహిరంగంగా వేలంపాట నిర్వహించి ఎక్కువ ధరకు కోడ్ చేసిన వ్యక్తులకు అమ్మకాలు జరపాలి. అలాకాకుండా ప్రధానోపాధ్యాయులు వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.

పాఠశాల ఆవరణలో ఉన్న పాత బెంచీలు

అవినీతికి పాల్పడిన హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున

అవినీతికి పాల్పడిన హెచ్‌ఎం నజీర్ అహ్మద్‌ను సస్పెండ్ చేయాలి. బహిరంగ మార్కెట్‌లో ఇనుము ధర కిలో రూ.58 నుంచి రూ.62 ఉంటే పాఠశాల పాత ఇనుప బెంచీలను ఇష్టారాజ్యంగా ప్రయివేట్ వ్యక్తులకు కట్ట పెట్టడం ఎంతవరకు సమంజసం. హెచ్‌ఎంపై విచారణ చేపట్టి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం.

ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ వివరణ కోరగా... డిఇఒ అనుమతి మేరకు విక్రయాలు జరిపామని తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన హౌసింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడిఒలు, తదితరులతో హౌసింగ్, రీ సర్వే, ఉపాధి హామీ, ఎలక్షన్స్ తదితర అంశాలపై కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. హౌసింగ్‌కు సంబంధించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోడుమూరు, ఆదోని, వెల్దుర్తి మండలాల్లో ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి తక్కువగా ఉందని తెలిపారు. వేగవంతం చేయాలని ఎంపిడిఒ, ఎఇలను ఆదేశించారు. పురోగతి చూపని మండలాలకు సంబంధించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రీ సర్వేకు సంబంధించి స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియలో కోడుమూరు, ఓర్వకల్, వెల్దుర్తి మండలాల్లోని గ్రామాలు నిర్దేశించిన లక్ష్యాల కంటే తక్కువ చేస్తున్నాయని సంబంధిత తహశీల్దార్లను ప్రశ్నించారు. ఈనెల 15 సాయంత్రంలోపు కచ్చితంగా స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి బిలో బేస్‌మెంట్ లెవెల్ స్థాయిలో కోడుమూరు, పెద్దకడబూరు మండలాల్లో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒలను ఆదేశించారు. చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్స్, జంక్ క్యారెక్టర్స్, డెలిషన్స్ నిర్దేశించిన గడువులోపు పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌కు సంబంధించి ఏఈఆర్‌ఓలు పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే సమావేశాలకు రాజకీయ పార్టీ ప్రతినిధులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జెసి నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ... గ్రౌండ్ ట్రూతింగ్‌కు సంబంధించి ఒక్క రోవర్‌కు ఒక టీమ్ 100 ఎకరాలు చేసే విధంగా లక్ష్యాన్ని కేటాయించినట్లు తెలిపారు. కచ్చితంగా నిర్దేశించిన లక్ష్యాలు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. హౌసింగ్ ఇన్‌ఛార్జీ పీడీ సిద్ధలింగ మూర్తి, పంచాయతీరాజ్ ఎస్ఇ సుబ్రమణ్యం, డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

తప్పుల్లేని ఓటర్ల జాబితాను రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ సృజన ఈఆర్ఓ, ఎఈఆర్‌ఓలను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై ఈఆర్ఓ, ఎఈఆర్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఈనెల 15 నాటికి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్‌ను తగిన ధ్రువపత్రాలతో డిస్పోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జంక్ క్యారెక్టర్స్, ఒకే ఇంట్లో పది మంది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లకు సంబంధించి డిస్పోజ్ చేసి ఈఆర్ఓ నెట్‌లో అప్‌డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా తగిన డాక్యుమెంటేషన్ లేకుండా డిస్పోజ్ చేస్తే సంబంధిత ఎఈఆర్‌ఓలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫొటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, మల్టిపుల్ ఎంట్రీలు, డెత్ కేసులు, జంక్ క్యారెక్టర్స్‌కు సంబంధించి కచ్చితంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన తర్వాత వారితో మినిట్స్‌లో కూడా సంతకం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కువ ఓటర్లు, తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు, అత్యధిక మహిళ ఓటర్లు, ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు సందర్శించాలని ఎఈఆర్‌ఓలను ఆదేశించారు. 100 శాతం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన తర్వాతే పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేయాలన్నారు. ఒకే కుటుంబంలోని కుటుంబ సభ్యులు ఒక్కటే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంప్, ఓటర్లకు ఎండ తగలకుండా టెంట్ ఉండాలని తెలిపారు. టాయిలెట్ విత్ రన్నింగ్ వాటర్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ర్యాంప్ లేని వాటిని గుర్తించి నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జెసి నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ మధుసూధన్ రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

ఆధ్య
నూజివీడు సీడ్స్
ఆధ్య
NCS - 1134

ఆధ్య విత్తనం సాగు చేసిన పొలం క్షేత్ర ప్రదర్శన

నూజివీడు సీడ్స్ 'ఆధ్య' పత్తి విత్తన ప్రదర్శన

- ఎండను,అధిక వర్షాలను తట్టుకోగల వంగడం

- రీజినల్ మేనేజర్ వీరాంజనేయులు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

నూజివీడు సీడ్స్ వారి ఆధ్య (ఎన్‌సిఎస్-1134) పత్తి విత్తన ప్రదర్శనను కౌతాళం మండలం ఓబుళాపురం గ్రామంలో నరసన్న గౌడ్‌కు చెందిన 4 ఎకరాల పొలంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూజివీడు సీడ్స్ సీనియర్ రీజినల్ మేనేజర్ వీరాంజనేయులు పాల్గొని మాట్లాడారు. కౌతాళం మండలంలోని ఉరుకుంద, కామవరం, ఓబుళాపురం, చిర్రాత్తపల్లి, చుండి, కాత్రికి, కౌతాళం, రేడురు, హాల్వి గ్రామాల నుండి దాదాపు 300.మంది రైతుల దాకా ఈ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారని చెప్పారు. ఆధ్య పత్తి విత్తన రకం అధిక బెట్టను, అధిక వర్షాలను తట్టుకుని చక్కటి కాపులతో ఎపుగా పెరిగి రసం పీల్చే పురుగులను, టిఎస్వీ తెగులును తట్టుకుంటుందని తెలిపారు. ఆధ్య రకం పత్తిని తీయడం చాలా సులువుగా ఉంటుందని, ఎక్కువగా పెరుగుతుందన్నారు. ప్రదర్శనలో రైతులు కూడా ఈ విషయాన్ని తెలిపారని అన్నారు. చాలా మంది రైతులు ఆధ్య విత్తనాన్ని వాడుతున్నారని చెప్పారు. గులాబీ రంగు పురుగు యాజమాన్య పద్ధతులు, ఆధ్య వేయడం వలన రైతులకు కలిగే లాభాలను వివరించారు. ఈ ఏడాది ఆధ్య చెట్టుకు 80 నుండి 90 కాయలు కాపుకాచి మంచి దిగుబడులు వచ్చాయని, ఆధ్య విత్తనం ఈ ఏడాది చాలా మందికి అందలేదని తమ దృష్టికి తెచ్చారన్నారు. వచ్చే ఏడాది సీజన్‌లోపు ఎక్కువ మొత్తంలో రైతులకు విత్తనాలు అందించేలా సరఫరా చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ డిస్ట్రిబ్యూటర్, కంపెని టీఎస్ఎం లక్ష్మణ్, ఎంఓ మహేష్, జగదీష్, శివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ అడ్మిషన్లకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ విజయవాడ వారు బిఎస్‌పి నర్సింగ్ అడ్మిషన్ల దరఖాస్తుకు ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు గడువు పొడిగించినట్లు ఎపి నర్సింగ్ ఇన్స్టిట్యూషన్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పెరుగు విజయ్ వర్ధన్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం ప్రతి అభ్యర్థి ఎపిఇఎపి సెట్-2023లో క్వాలి ఫై అయిన వారందరూ ఆన్‌లైన్‌లో అప్లై చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు https://ugnursing.ysruhs.com ద్వారా ఆన్లైన్ అప్లికేషన్‌ను పొందవచ్చని తెలిపారు.

స్కూల్, కళాశాలల బస్ డ్రైవర్లకు

కనీస వేతనాలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ప్రవేట్ స్కూల్స్, కాలేజీల బస్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు డిమాండ్ చేశారు. బుధవారం స్కూల్ బస్సు వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్దయ్య అధ్యక్షతన స్థానిక హైవే పరిసర ప్రాంతాలలోని కళాశాలలు, పాఠశాలల బస్ డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం కనీస వేతనం రూ. 26 వేలు ఉండాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రాన్స్పోర్ట్ రంగం సంక్షోభంలో పడిందని, రాబోవు కాలంలో సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఈ నెల 16, 17 తేదీలలో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఆటో వర్కర్స్ యూనియన్ న్యూ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.రాధాకృష్ణ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ రంగం వర్క్ షాప్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 16వ తేదీ ఉదయం 10:30 గంటలకు బళ్లారి చౌరస్తా నుండి ప్రదర్శన ప్రారంభమవుతుందని, అనంతరం ఎస్టీబీసీ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ బహిరంగ సభలో ఆలిండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు లక్ష్మయ్య, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శి నరసింహరావు, ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు వలి, ప్రైవేట్ బస్సు డ్రైవర్స్ యూనియన్ నాయకులు రమణ, విజయ్, వాసు, శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **పత్తికొండ :** ఈ నెల 16, 17న డ్రైవర్ల రాష్ట్ర వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కే వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. పత్తికొండ పట్టణంలోని సిఐటియు నాయకులు, లారీ డ్రైవర్లు కలిసి రాష్ట్ర లారీ డ్రైవర్ల వర్క్ షాప్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డ్రైవర్లు భాష, గోపాల్, కాశీం, నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

అశోకా ఉమెన్స్ కాలేజ్‌లో

ఘనంగా ఇంజనీరింగ్ ఓరియంటేషన్ డే

- దేశాభివృద్ధిలో సాంకేతిక విద్యదే కీలక పాత్ర

- శాట్విన్ జనరల్ మేనేజర్ ఉదయకాంత్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

స్థానిక దుపాడులోని అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాట్విన్ జనరల్ మేనేజర్ (రిక్రూట్మెంట్) ఎన్ ఉదయకాంత్ రెడ్డి, అశోకా ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ నవీన్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎన్.ఉదయకాంత్ రెడ్డి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ఇంజనీరింగ్ విద్య అంటే కేవలం కంప్యూటర్ సైన్స్ మాత్రమే అనే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇంజనీరింగ్‌లో కంప్యూటర్స్‌తో పాటు ఈసీఈ, ఈఈఈ, సివిల్ వంటి 'కోర్ సబ్జెక్ట్‌లు కూడా తమదైన పాత్ర పోషిస్తున్నాయని, ఇది గమనించాలని కోరారు. గత విద్యా సంవత్సరం 2022-23లో రాయలసీమలోనే అత్యధికంగా అశోకా కాలేజ్‌కు చెందిన 867 మంది స్టూడెంట్స్ టాప్ ఎంఎన్‌సిలలో జాబ్స్ సాధించారని తెలిసి అందుకు కృషి చేసిన ట్రైనింగ్, ప్లేస్మెంట్స్ టీమ్, కాలేజ్ మేనేజ్మెంట్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ట్రైనింగ్, ప్లేస్మెంట్స్ హెడ్స్ జయకర్ జాన్సన్, విజయ్ క్రిస్టీ ఫస్టియర్ స్టుడెంట్స్‌కి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులను పరిచయం చేసి, వారి కోర్సులపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజ్ టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శాట్విన్ మేనేజర్ ఉదయ కాంత్ రెడ్డి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కొట్టంబడి పరిరక్షణ కమిటీ బృందం

కొట్టంబడి అక్రమ పట్టాను రద్దు చేయాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు కార్పొరేషన్‌లోని 43వ వార్డు ఇందిరా గాంధీ నగర్‌లో ఉన్న కొట్టం బడి స్థలాన్ని కాపాడాలని, అక్రమంగా ఇచ్చిన పట్టాను రద్దు చేయించి ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్ లేదా వార్డు సచివాలయాలు నిర్మించాలని కొట్టంబడి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. వెంటనే ఎమ్మెల్యే కొట్టం బడి స్థలాన్ని సందర్శించి కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబుకు అక్రమంగా ఇచ్చిన పట్టాను రద్దు చేసి స్థలంలో బోర్డు పెట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యేకు కొట్టబడి పరిరక్షణ కమిటీ సభ్యులు సిపిఎం మాజీ కార్పొరేటర్ టి.రాముడు, ఎస్.రోశయ్య, బాస్కర్, లోకేష్, నాగేశ్వరరావు, రాజేష్, మాబాషా, ఎన్.మద్దిలేటి, ఆర్.మద్దిలేటి, సుధాకర్, భాగ్యమ్మ, విక్రమ్, సుబ్బరాయుడు తదితరులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ-పాస్ ద్వారా ఎరువులు ఇవ్వాలి : ఎఒ

ప్రజాశక్తి సి బెళగల్ : ఈ-పాస్ యంత్రం ద్వారానే రైతులకు ఎరువులను ఇవ్వాలని ఏఓ మల్లేష్ కుమార్ ఎరువుల దుకాణా దారులకు సూచించారు. బుధవారం మండలంలో ఎరువుల దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు స్టాకు బోర్డు, బిల్లు బుక్కులు ఉపయోగించాలని, నాణ్యమైనవే రైతులకు ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సిద్దు, సిబ్బంది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఒ మల్లేష్ కుమార్

ప్రజా సమస్యలపై మాట్లాడితే అరెస్టులా..

- టిడిపి రాష్ట్ర నాయకులు కోట్ల, జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా, అలాగే రాష్ట్రంలో నియంతలా వ్యవహరిస్తున్న సిఎం జగన్‌మోహన్ రెడ్డిపై పోరాటం చేస్తున్నామని టిడిపి రాష్ట్ర నాయకులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు అన్నారు. టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి టి.జి.భరత్ ఆధ్వర్యంలో నగరంలోని ధర్న చౌక్‌లో నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి, బిటి నాయుడు, రాష్ట్ర కార్యదర్శులు పోతురాజు రవి కుమార్, వై.నాగేశ్వరరావు యాదవ్‌లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని, తప్పుడు కేసులు పెట్టి రిమాండ్‌కు పంపారని, త్వరలోనే నిజాయతీగా బయట కొస్తారన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. దీక్షలో పార్టీ పరిశీలకులు శ్రీనివాస మూర్తి, నాగరాజు యాదవ్, జెమ్స్, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుకి నిరసనగా
నిరాహారదీక్ష
సంకెళ్ళు

మాట్లాడుతున్న కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

అరాచకానికి పరాకాష్ట బాబు అరెస్టు : టిడిపి

కర్నూలు క్రైమ్ : చంద్రబాబు అరెస్టు రాష్ట్రంలో ప్రభుత్వ అరాచక పాలనకు పరాకాష్టగా ఉందని కోడుమూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకెపోగు జయన్న, టిడిపి యువ నాయకులు బొగ్గుల దస్తగిరి, ఎంపీటీసీ మద్దిలేటి, శ్రీనివాసులు, అభిలాష్ అన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల కావాలని కోరుతూ బుధవారం వెంకాయపల్లి ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సి.బెళగల్ : చంద్రబాబు నాయుడుకు రిమాండ్ ముగిసేలోపు బెయిల్ రావాలని పార్టీ మండల శ్రేణులు కృష్ణదొడ్డిలో వెలసిన కోన వెంకటేశ్వర స్వామికి పూజలు చేశారు. ధనుంజయలు, బాలాజీ వెంకటేష్, వెంకటప్ప, బీమన్న, రాజు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో టెంకాయలు కొడుతున్న నాయకులు

ప్రజారోగ్యమే జగన్ లక్ష్యం

- మండల ప్రత్యేకాధికారి డాక్టర్ వేణుగోపాల్

ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వేణుగోపాల్

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించాలనే ఉద్దేశంతో 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30 నుంచి ప్రారంభించబోతుందని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ కె.వేణుగోపాల్, మండల వైద్యాధికారి జమీల్ అహ్మద్ తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో మండలంలోని సచివాలయాల ఫ్యామిలీ డాక్టర్లకు, ఎఎన్ఎంలకు, ఆశావర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష' ద్వారా రాష్ట్ర ప్రజలకు వారి ఇంటి వద్ద ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత వైద్యుల సంప్రదింపులు, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని కుటుంబాల వద్దకు వెళ్లి వాలంటీర్లు, ఎఎన్ఎంలు అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఎంఇఒ సావిత్రమ్మ పాల్గొన్నారు.

విఆర్ఎకు ఎమ్మెల్యే నివాళి

- నరసన్న కుటుంబానికి అండగా ఉంటాం - ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన విఆర్ఎ నరసన్న మృతదేహానికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం రాత్రి మాధవరం గ్రామ సమీపంలో బాట మారెమ్మవ్వ గుడి వద్ద ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా ఎద్దుల బండిని ఢీ కొని నరసన్న అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి బుధవారం గ్రామానికి చేరుకుని నరసన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీఇచ్చారు. సుంకేశ్వరి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన అయ్యమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఎఎస్ఐ బందెనవాజ్, సర్పంచి ముక్కరన్న, నాయకులు రోగప్ప, రవి రెడ్డి, బొజ్జప్ప, నారాయణ ఉన్నారు.

గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

- సందర్శించి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

సంతాపం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని బి.అగ్రహారం గ్రామంలో టిడిపి కార్యకర్త సుధాకర్ నాయుడు (42) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి బుధవారం అగ్రహారం గ్రామంలోని మృతుడి ఇంటికి చేరుకున్నారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. టిడిపి తరపున కుటుంబానికి అండగా ఉండి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, తిరుపతయ్య నాయుడు, రమేష్ నాయుడు, రంగస్వామి నాయుడు, శివ, భూషణ్ రెడ్డి, రంగన్న, రాముడు, రామానాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని కుంటనహాల్ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను హౌసింగ్ అధికారి లాల్ కృష్ణయ్య, ఎంపిడిఒ సుబ్బరాజు పరిశీలించారు. బుధవారం నవ రత్నాలు–పేదలందరికీ ఇళ్లు'లో భాగంగా జగనన్న కాలనీ లే అవుట్‌లో థర్డ్ పార్టీ వారితో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు. పంచాయతీలో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. తర్వాత గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు పుస్తకం ఆధారంగా సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ సచివాలయ భవనాన్ని వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అధికారి జుబేర్ అహ్మద్, నాయకులు శివరామ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ నూర్ బాషా, టెక్నికల్ అసిస్టెంట్ చిన్న నాగన్న, ఫీల్డ్ అసిస్టెంట్ గౌస్ పాల్గొన్నారు.

పిల్లిగుండ్లలో 4కు చేరిన డెంగీ కేసులు

- వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అధికారులు

వైద్యులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో ఈనెల 4 నుంచి ఇప్పటివరకు పది రోజుల వ్యవధిలో 4 డెంగీ కేసులు నమోదయ్యాయి. బుధవారం వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, మండల అధికార యంత్రాంగం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుక్సానా ఆధ్వర్యంలో రక్త నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ నాగేష్ కూడా సిబ్బందితో పిల్లిగుండ్ల గ్రామానికి చేరుకొని వైద్య శిబిరంలో డాక్టర్లతో మాట్లాడి చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి కిట్ల ద్వారా డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశామని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి దోమలు విస్తరించకుండా ద్రావణాన్ని పిచికారి చేయించామన్నారు. ప్రజలు కూడా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమతెరలు, మస్కిటో కాయిల్స్ వాడి దోమకాటుకు గురి కాకుండా సంరక్షించుకోవాలని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా, ప్రభుత్వాస్పత్రి సూపర్‌వైజర్లు హనుమంతు, పరమేష్ పాల్గొన్నారు.

వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపితోనే పేదలకు సంక్షేమం, అభివృద్ధి చేకూరుతుందని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అన్ని వార్డుల్లో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి తగిన ప్రణాళికతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

అన్ని లైసెన్సులు తప్పనిసరి

- హోటల్ నిర్వాహకులు

ప్రజాశక్తి - ఆదోని

ప్రతి హోటల్ యజమాని ఫుడ్ లైసెన్స్, ఫాస్ట్ ట్రాక్ లైసెన్స్, లేబర్ లైసెన్స్ తప్పకుండా పొందాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్, ఫుడ్ లైసెన్స్ రిజిస్ట్రార్ ఆఫీసర్ అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. బుధవారం ఆదోనిలోని శ్రీనివాస్ భవన్‌లో ఆదోని హోటల్ అసోసియేషన్ కార్యదర్శి టి.వీరేష్ నాయకత్వంలో అధ్యక్షులు ఎ.బసన్న గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రతి హోటల్, రెస్టారెంట్, ఢాబా, బేకరి, టీ స్టాల్‌లో శుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. కుకింగ్ మాస్టర్లు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. హోటల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాస్, ఫాస్ట్ ట్రాక్ ట్రైనర్ యశోదా దేవి, టి.సింధు, మోహన్ బాబు, ఆదోని గౌరవాధ్యక్షులు కెబి.రాజు, కోశాధికారి ప్రవీణ్ కుమార్, ఎన్‌కె.సోమశేఖర్, అసోసియేషన్ సీనియర్ నాయకులు మంజునాథ్ పాల్గొన్నారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

- ఎంపిడిఒకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

ప్రజాశక్తి - నందవరం

ఉపాధి హామీ చట్టంలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్ గౌడ్, కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఎంపిడిఒ దశరథ రామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌లో సాంకేతిక కారణాల వల్ల ఫొటోలు అప్‌లోడ్ కాకపోవడంతో కూలీలు శాతం తగ్గుతుందని, మ్యాడ్ డేస్ రిచ్ కాక డి గ్రేడ్‌కు పడిపోతున్నారని చెప్పారు. అలాగే చాలీచాలని వేతనాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోకి విలీనమైన పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను యథావిధిగా కొనసాగించాలన్నారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు క్యాష్ లెస్, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించి, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. కోశాధికారి శివ, వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్, కార్యవర్గ సభ్యులు అర్జునుడు, రామకోటి, నది కైరవాడి శివ, ప్రభాకర్, సాగర్, చిన్న ఈరన్న గౌడ్, రామన్న పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుని తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. మండలంలోని ఎంపియుపి పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు ఆరెకటికి నాగేశ్వరరావు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికై జిల్లా అధికారుల చేతులమీదుగా ప్రశంసా పత్రం పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు రామలింగం ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయునికి ఉత్తమ అవార్డు లభించడం అభినందనీయమని తెలిపారు. వృత్తి పట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాగేశ్వరరావుకు తగిన గౌరవం దక్కిందన్నారు. ఉపాధ్యాయులు జయలత, పెద్ద ఖాజా, పురుషోత్తం పాల్గొన్నారు.

'కౌలుట్ల'ను దర్శించుకున్న ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో కొలువైన శ్రీకౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయాన్ని ఆదోని, మంత్రాలయ ఎమ్మెల్యేలు వై.సాయిప్రసాద్ రెడ్డి, బాలనాగిరెడ్డి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఛైర్మన్ హనుమంత రెడ్డి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడారు. కౌలుట్ల స్వామి తమ ఇంటి దేవుడని, శ్రావణమాస ఉత్సవాల్లో తప్పనిసరిగా ఆలయాన్ని దర్శించుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సాయి ప్రసాద్ రెడ్డి కుమారుడు జయ మనోజ్ రెడ్డి, మంత్రాలయ ఎంపిపి గిరిజమ్మ పాల్గొన్నారు.

'మరో పోరాటానికి సిద్ధం కావాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎస్సీ వర్గీకరణ సాధనకు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగలు మరో పోరాటానికి సన్నద్ధం కావాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జి.ఆనంద్ చైతన్య మాదిగ కోరారు. పట్టణంలో సోమప్ప సర్కిల్‌లో చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం 4వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు సోగనూరు వినోద్ కుమార్ మాదిగ, కె.తిమ్మాపురం నాయకులు బతకన్న మాదిగ, పెద్ద నగేష్ మాదిగ, మాదన్న మాదిగ, ఏసన్న మాదిగ కూర్చున్నారు.

కళాశాల మైదానం కబ్జా

- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఆర్‌పిఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

అభివృద్ధి పేరుతో ఆర్ట్స్ కళాశాల భూముల్లో అక్రమ షాపులు నిర్మిస్తూ కళాశాల యాజమాన్యం షాపులను అద్దెకిచ్చి జేబులు నింపుకుంటూ, కళాశాల విద్యార్థులకు మైదానం లేకుండా చేస్తున్నారని ఆర్‌పిఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, జిల్లా కార్యదర్శి బాలు, డివిజన్ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. బుధవారం కళాశాల మైదానంలో నిర్మించిన నూతన షాపుల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. షాపులు అద్దెకు ఇచ్చి వచ్చిన డబ్బులను ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి ఖర్చు పెడతామని చెప్పారని తెలిపారు. ఇంతవరకు ఎలాంటి పనులూ చేపట్టలేదని అన్నారు. నాయకులు వినోద్, జయ, దాసు, వీరేశ్, రామలింగ, పవన్ పాల్గొన్నారు.

గుండెపోటుతో నటరాజ్ మృతి

- కుటుంబానికి మాల మహానాడు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని పై మాల గేరిలో నివాసం ఉంటున్న మాల నటరాజ్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య విషయం తెలుసుకుని నటరాజ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జిల్లా నాయకులు మల్లేష్ చేతుల మీదుగా మట్టి ఖర్చులకు అంబేద్కర్ ఆర్థిక సహాయం పేరు మీద ఆర్థిక సహాయం అందజేశారు. కడిమెట్ల మహేష్, యువదళం జిల్లా నాయకులు బలరామ్, రాము, నరసింహా, కేశన్న, సురేంద్ర, దాసరి శ్రీను, నాగేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

దేవనకొండ : పింఛన్లు పంపిణీ చేస్తున్న అరుణ్ కుమార్

పింఛన్లు అందజేస్తున్న గోవిందరాజులు

ప్రజాశక్తి - హొళగుంద

హొళగుంద మేజర్ పంచాయతీ సర్పంచి చలువాది రంగమ్మ, కార్యదర్శి రాజశేఖర్‌లు కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి తనయుడు పంపాపతి మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. వాలంటీరు వీరేశ్ పాల్గొన్నారు. **చిప్పగిరి** సచివాలయ కార్యాలయంలో కొత్తగా మంజూరైన 30 పింఛన్లను సర్పంచి దాసరి గోవిందరాజులు చేతుల మీదుగా అందజేశారు. ఇఒఆర్‌డి నాగభూషణం, సచివాలయ క్లర్క్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని ఆయా గ్రామ సచివాలయ కేంద్రాల్లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, కరివేముల సర్పంచి రంగమ్మ, వైసిపి నాయకులు నేలతలమరి హంపి రెడ్డి, కరివేముల ఎల్‌కె.శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి విమల, విఆర్ఒ రాజన్న, నేలతలమరి సర్పంచి నాగరాజ్ గౌడ్, గ్రామ పెద్ద విజయభాస్కర్ గౌడ్, వైసిపి నాయకులు కరివేముల వీరేష్ పాల్గొన్నారు. **ఆదోని**లోని 8వ వార్డులో 31 మందికి మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయ మనోజ్ రెడ్డి పింఛను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో ఆదోనిలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు తోడుగా నిలవాలన్నారు.

మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి

- ఎంఇఒ రాఘున్న, ప్రధానోపాధ్యాయులు హంపయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించే అండర్–14, 17 మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని ఎంఇఒ రాఘున్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 14, 17 ఏళ్ల వయస్సు విద్యార్థులకు మండల స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు వై.సీతారామిరెడ్డి పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈనెల 15న జరిగే వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, యోగా, బాల్ బ్యాడ్మింటన్, టెన్నిస్, త్రోబాల్, టెన్నీకాయిట్ తదితర అథ్లెటిక్స్‌లో మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, మండల ఉపాధ్యక్షులు పులికుక్క రాఘవేంద్ర, జడ్‌పిటిసి మజ్జిగ గోవిందమ్మ, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి జి.వెంకటేష్ పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 9703036442, 9573077213 ద్వారా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బసవరాజు, పిఇటి నరసింహరాజును సంప్రదించాలని కోరారు.

సీతారామిరెడ్డికి కొనసాగుతున్న సన్మానాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

టిటిడి పాలక మండలి సభ్యులుగా ఎంపికైన వై.సీతారామిరెడ్డికి సన్మానాలు కొనసాగుతున్నాయి. బుధవారం స్థానిక విశ్వ బ్రాహ్మణ కులానికి చెందిన వారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో ఆయనను కలిసి శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, నాయకులు జనార్ధన్ రెడ్డి, విశ్వ బ్రాహ్మణులు విశ్వనాథ ఆచారి, మధుసూదన ఆచారి, ప్రహ్లాద ఆచారి, గోపాలకృష్ణ ఆచారి, రవీంద్ర ఆచారి, రాఘవేంద్ర ఆచారి, ప్రాణేష్ ఆచారి, కార్పెంటర్ రాఘవేంద్ర ఆచారి, కె.రాఘవేంద్ర ఆచారి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే బాబు అక్రమ అరెస్టు

కౌతాళంలో మాట్లాడుతున్న తిక్కా రెడ్డి

ఆదోనిలో మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు

ఎమ్మిగనూరులో నిరాహార దీక్ష చేపట్టిన బీవీ

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కా రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. బుధవారం కౌతాళంలో చంద్రబాబుకు మద్దతుగా 'మేము సైతం' అంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో సంబరాలు చేసుకుంటున్న వైసిపి పతనం మొదలైందని తెలిపారు. అక్రమంగా అరెస్టు చేయడం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. వచ్చే 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. త్వరలో చంద్రబాబు నాయుడు ఆణిముత్యం లాగా బయటికొస్తారని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని భావించి తప్పుడు కేసులు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేశారన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు బాపురం సుధీర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కోట్రేష్ గౌడ్, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, రాజానంద్, శివమూర్తి, కురుగోడు, కురువ వీరేష్, మౌలసాబ్, హాల్వి ఉసేని దీక్షల్లో కూర్చున్నారు. సంఘీభావంగా టిడిపి కోసిగి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, జ్ఞానేష్, చావిడి వెంకటేష్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, ఐ టిడిపి మంజునాథ్, నీలకంఠ పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు దీక్షలో కూర్చున్న వారికి పూలమాల వేసి ప్రారంభించారు. నాయకులు ఉమాపతి నాయుడు, రంగస్వామి నాయుడు, బుద్ధారెడ్డి, బాబు నాయుడు, వాల్మీకి వెంకటేష్, తిమ్మప్ప, రంగన్న, సుబ్బు, జయరామ్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ ఆచారి, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, బసాపురం వెంకటేష్, వీరేష్, ఫొటో వెంకటేష్, బొబ్బిలి, మాజీ కౌన్సిలర్ అంజి, బాలాజీ, మాజీ ఎంపిటిసి రంగన్న, బసాపురం రామస్వామి, ఆరెకల్ రామకృష్ణ, పాండవగల్ అయ్యన్న ఉన్నారు. అలాగే పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు మాన్వి దేవేంద్రప్ప, భాస్కర్ రెడ్డి, ఫక్రుద్దీన్, సాదీ రవూఫ్, సోమశేఖర్‌రెడ్డి, రామచంద్ర, కన్నె జగదీష్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, మద్దికెర రామకృష్ణలు దీక్షల్లో కూర్చున్నారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్రప్ప, ఆత్మ మాజీ ఛైర్మన్ ఫక్రుద్దీన్ మాట్లాడారు. **ఎమ్మిగనూరు**లోని సోమప్ప సర్కిల్‌లో నల్ల కండవాలను కప్పుకొని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడారు. సాయంత్రం వరకు చేపట్టిన దీక్షలు విరమించారు. టిడిపి నాయకులు దయాసాగర్, నారాయణరెడ్డి, రంగస్వామి గౌడ్, కలీముల్లా, బందే నవాజ్, మల్లికార్జున, మధుబాబు పాల్గొన్నారు. **ఆలూరు**లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ గ్రూపు, మాజీ ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ్ గ్రూపు ఎవరికి వారే దీక్షలు చేపట్టారు. వీరభద్రగౌడ్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణరెడ్డి మాట్లాడారు. చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్‌కు పతనం తప్పదన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణ, జిల్లా నాయకులు నరసప్ప, నాగరాజు, కొమ్ము రామాంజి, సురేందర్, మండల కన్వీనర్లు అశోక్ యాదవ్, సర్పంచి ఎల్లప్ప, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, ముద్దరంగ, గూళ్యం రామాంజినే యులు, అరికెర అంజనేయ్య, సులవాయి రాఘవేంద్ర, వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, మసాల జగన్, శివ, రాము యాదవ్, రాజు కుమార్ పాల్గొన్నారు. **కోసిగి**లోని వైఎస్ఆర్ సర్కిల్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. టిడిపి బీసీ సెల్ సీనియర్ నాయకులు చూడి ఉల్లిగయ్య, పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకు లు రామలింగ, పల్లెపాడు సర్పంచి రాజేంద్ర నాయుడు, సోట్టయ్య, మౌలా, వీరేష్, నాగేష్, పోతుల వీరారెడ్డి, పోతుల నారాయణ, తిక్కన్న, గాలేం వీరేశ్, తెలుగు యువత నర్సారెడ్డి, కౌతాళం కృష్ణ, రోహిత్ పాల్గొన్నారు.

ఆదోనిలో నిరాహారదీక్షలు ప్రారంభం

ఆలూరులో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కోసిగిలో పాల్గొన్న నాయకులు

రాఘవేంద్రుని దర్శించుకున్న ప్రముఖులు

- బ్రిటన్ ప్రధాని రిషి సునక్ తల్లిదండ్రులు, సుధా నారాయణ మూర్తి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునక్ తల్లిదండ్రులు ఉషా సునక్, యశ్వీర్ సునక్‌తో పాటు ఇన్ఫోసిస్ ఛైర్మన్ సుధా నారాయణ మూర్తి దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం అధికారులు స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారికి జ్ఞాపిక అందజేసి ఆశీర్వదించారు.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI
A.S. 19/2020

BETWEEN:-
Kuruva Pedda Yenkanna and 2 others.
...Appellants
Vs
Kuruva Naganna alias Peddodu Died by L.R's
Pedda Venkataramudu Died by LR's
Chinna Venkataramudu and 7 others.
...Respondants

Notice to Respondant No.3-

Respondant No. 3- Chinna Venkataramudu S/o Kuruva Pedda Naganna, Hindu, aged about 53 years, ryot, resident of Parlapalli village of Yemmiganur Mandal.

Whereas the above named Appellants filed an appeal and the same is posted for your appearance on 10-10-2023

You are hereby directed to appear in person or through your Advocate on 10-10-2023 at 10.30 a.m. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence.

G.C.RANGANNA,
G.RAJESH,
Advocates for Appellants.

IN THE COURT OF THE M.A.C.T CUM PRINCIPAL DIST JUDGE AT MAHABUB-NAGAR
O.P.NO. 169 of 2020

Between;-
Askani Sujatha & others
...Petitioners
And
Kathi Venkatram Reddy and others
... Respondents
To
Kathi Venkatram Reddy,S/o.Kodanda Reddy,aged not Known but major,Occ; Driver of Car bearing No.AP-21-AU-33 45,R/o.H.No.434-C1,Krishna Nagar,Kallur,Kurnool,A.P.State.
....Respondent No.1

NOTICE

Take notice of the fact that the above O.P filed for compensation U/s.166 M.V.Act, 1988 against you and it is posted on 26-09 - 2023 for your appearance in case you have failed to appear before this Hon'ble court on 26-09-2023 at 10.30 AM in person or through advocate,the case will be decided as expate against you.

//By order of the court//

S.GOVIND RAJ
Advocate
D.No.5-4-1/A
Shiva Shakthi Nagar,
Mahabubnagar Town & District.
Cell -9849346377

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.69/2022

సజినేల జగధీష్. ...అర్జీదారు
-వర్సెస్-
పామిరెడ్డి వెంకటకొండరెడ్డి మరియు
9 మంది ఇతరులువగైరా. ...రెస్పాండెంట్లు

2,6,8 మరియు 9 రెస్పాండెంట్లకు నోటీసు

1. షేక్ అహమ్మద్‌బాష తండ్రి షేక్ అబ్దుల్‌ఖాదర్, ఫ్లాటు నెం.104.అమృత అపార్టుమెంటు, సంకల్‌బాగ్, కర్నూలుసిటి మరియు జిల్లా(ఆర్.2)
2. బి.ప్రశాంత్ తండ్రి బి.సి.బాలన్న, ఇంటి.నెం.49–50ఎ–56–3ఎ, శ్రీరాంనగర్, కర్నూలుసిటి మరియు జిల్లా(ఆర్.6)
3. పి.వెంకటలక్ష్మిదేవి భర్త లేటుపి.వెంకటేశ్వర్లు, ఇంటి.నెం.బి/బి.315, బి.క్యాంపు, శంకర్‌మందిర్ దగ్గర, కర్నూలుసిటి మరియు జిల్లా (ఆర్.8)
4. టి.సుధాకర్ తండ్రి టి.నారాయణ, ఇంటి.నెం.2–32–2, బి.తాండ్రపాడు గ్రామం, కర్నూలు మండలం, కర్నూలుసిటి మరియు జిల్లా (ఆర్.9)

పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో ఐ.పి అర్జీ దాఖలు చేశారు. ఇందుపైన 2,6,8,9 రెస్పాండెంట్లకు కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున కోర్టువారు మీకు ఈ పత్రిక ద్వారా నోటీసులు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 21-09-2023వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 21-9-2023

సి.నాగమల్లేశ్వరరెడ్డి,
అర్జీదారు తరుపు న్యాయవాది,
కర్నూలు.